జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 190 | SANDESHAM TIMES | శనివారం 06 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



## ప్రైవేట్ కంటే

# ప్రభుత్వ స్కూళ్లలోని టీచర్లే బెస్ట్

**ప్రభుత్వ బడుల్లో 18 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని వెల్లడి**

**విదేశీ విద్య కోసం 'కలలకు రెక్కలు' పథకం కింద పావలా వడ్డీకే రుణాలు**

**మూడేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ**

**విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ఇన్నోవేటర్స్ సమ్మిట్**



2

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులపై ఉపాధ్యాయులు ఎక్కువ శ్రద్ధ చూపే అవకాశం ఉందని, ప్రభుత్వ టీచర్లే ఉత్తమమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి మెరుగ్గా ఉందని, ప్రతి 18 మంది విద్యార్థులకు ఒక టీచర్ అందుబాటులో ఉండగా, ప్రైవేట్ పాఠశాలల్లో 25 మందికి ఒకరే ఉన్నారని ఆయన గణాంకాలతో సహా వివరించారు. పార్వతీపురం మన్యం జిల్లా, భామినిలోని ఏపీ మోడల్ హైస్కూల్‌లో నిర్వహించిన "మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0" కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, రాష్ట్ర విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "గత ప్రభుత్వం ఉపాధ్యాయులను అవమానించింది, మద్యం షాపుల వద్ద డ్యూటీలు వేసింది. కానీ మా

# హిందువులకే అవమానాలు

**తిరుప్పరన్‌కుండ్రంలో కార్తీక దీపం వెలిగించడంలో అడ్డంకులు**

**కోర్టులో గెలిచినా ఆచారాన్ని కోల్పోయామన్న పవన్**

**హిందువులను చులకనగా చూస్తున్నారన్న ఆవేదన**

**ఆలయాల నిర్వహణకు సనాతన ధర్మ రక్షా బోర్డు ఏర్పాటు**

**కులం, ప్రాంతం పేరుతో విడిపోతే హిందూ ధర్మానికి నష్టమని వెల్లడి**




**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** భారతదేశంలో హిందువులు తమ మత విశ్వాసాలను ఆచరించేందుకు న్యాయపోరాటాలు చేయాల్సి రావడం విచారకరమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని తిరుప్పరన్‌కుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగించే విషయంలో కోర్టు అనుమతి ఉన్నప్పటికీ, అధికారులు అడ్డుకోవడంపై ఆయన స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల వ్యవహారాలను భక్తులే పర్యవేక్షించేలా "సనాతన ధర్మ రక్షా బోర్డు"ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "తిరుప్పరన్‌కుండ్రం, ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాలలో మొదటిది. అక్కడ కార్తీక మాసంలో కొండపై దీపాలు వెలిగించడం హిందువుల ప్రాచీన సంప్రదాయం. ఈ రోజు భారతదేశంలో హిందువులు తమ విశ్వాసాలను ఆచరించడానికి, సంప్రదాయాలను పాటించడానికి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి రావడం బాధాకరం, విచారకరం.

మిగతాది 2 లో...

# రాజుగారికి ఒక న్యాయం, రెడ్డిగారికి మరో న్యాయమా?

- ఆలయాల్లో దొంగతనాలపై ప్రభుత్వానిది పక్షపాత వైఖరి అని శ్యామల ఆరోపణ
- సింహాచలం హుండీ దొంగతనంపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది అని ప్రశ్న
- తిరుమల కొండలపై బీఆర్ నాయుడు వ్యాఖ్యలపై పవన్ స్పందించాలని డిమాండ్

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** ఆలయాలకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శించారు. "రాజు గారికి ఒక న్యాయం, రెడ్డి గారికి మరొక న్యాయమా?" అంటూ ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తిరుమల, సింహాచలం దేవస్థానాల్లో జరిగిన దొంగతనాల విషయంలో ప్రభుత్వం రెండు రకాలుగా



# రూ.532 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్
- రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల
- రూ.26 కోట్లతో నర్సింగ్ కాలేజీ

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో పర్యటించి,

మిగతాది 2 లో...



# ఈశ్వర్ మరణానికి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కారణం

**బీసీ రిజర్వేషన్ల పేరిట రేవంత్ రెడ్డి దారుణ మోసం చేశారన్న కేటీఆర్**

**బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన హామీకు కాంగ్రెస్ తూట్లు**

**శ్రీసాయి ఈశ్వర్ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్**

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** శ్రీసాయి ఈశ్వర్ మృతికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో

2



## రాజుగారికి ఒక న్యాయం, రెడ్డిగారికి మరో న్యాయమా?

వ్యవహరిస్తోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరకామణిలో రూ.72 వేల విలువైన డాలర్లు దొంగతనం జరిగితే, నిందితుడి నుంచి న్యాయమూర్తుల సలహా మేరకు రూ.14 కోట్ల విలువైన ఆస్తిని టీటీడీ పేరిట రాయించారని శ్యామల పేర్కొన్నారు. కానీ గత టీటీడీ చైర్మన్లుగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో, సింహాచలం దేవస్థానం హుండీలో రూ.55 వేలు దొంగతనం జరిగితే దేవస్థానం చైర్మన్ అశోక్ గజపతిరాజును అందలం ఎక్కిస్తున్నారని విమర్శించారు. ఆ దొంగతనం చేసిన వ్యక్తి నుంచి ఏమైనా రికవరీ చేశారా..? దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని మండిపడ్డారు. ఇదే క్రమంలో బీఆర్ నాయుడు (టీటీడీ చైర్మన్) తిరుమల ఏడు కొండలు కాదని, ఎనిమిది కొండలని అంటున్నారు... ఎనిమిదోది "చెత్త కొండ" అని వ్యాఖ్యానించారని శ్యామల ఆరోపించారు. దీనిపై పిఠాపురం పీఠాధిపతి పీపీపీ స్పందన ఏమిటో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లను ట్యాగ్ చేశారు.

## పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి విద్యే అసలైన పునాది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ డిసెంబర్ 05 సందేశం టైమ్స్** పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి విద్యే అసలైన పునాది అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆ దిశగా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తున్న మంత్రి లోకేష్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ %డ% టీచర్ మీటింగ్ లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే రాముకు పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఆయనకు కరచాలనం అందించేందుకు విద్యార్థులు పోటీలు పడ్డారు. తన సరదా మాటలతో ఎమ్మెల్యే రాము విద్యార్థుల్లో మరింత జోష్ నింపారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభా వేదిక విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడించిన ఎమ్మెల్యే రాము.... వారి సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే రాము విద్యార్థులు మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మంత్రు లోకేష్ పని చేస్తున్నారన్నారు."పేరెంట్-టీచర్ మీటింగ్‌ల ద్వారా తల్లిదండ్రులను నేరుగా విద్యా వ్యవస్థతో కలిపే ప్రయత్నం చేస్తున్నామున్నారు. పిల్లలే మన భవిష్యత్తు అని వారికి విద్యతో పాటు నైతిక విలువలను నేర్పించటం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ఓ రేంజ్‌లోకి వెళ్లాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, డివైఈవో కొండ రవికుమార్, ఎంఈఓలు బాలాజీ, రజని, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాపుల ఆత్మీయ సమావేశం జయప్రదం చేయండి



**విజయవాడ సందేశం టైమ్స్** ఈ నెల 14వ తేదీ ఆదివారం తణుకు లో నిర్వహిస్తున్న కాపుల ఆత్మీయ సమావేశం, ఆత్మీయ కలయిక జయప్రదం చేయాలని రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆహ్వాన కరపత్ర%శీ% శుక్రవారం విజయవాడ ప్రెస్ క్లబ్ నందు పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల ప్రతినిధులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వివిధ రంగంలో పనిచేస్తున్న మేధావులు కుటుంబ సమేతంగా అందరినీ ఆహ్వానిస్తున్నామని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రజా కాపునాడు రాష్ట్ర కె ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మసాబత్తుల శ్రీనివాస్, కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు కె ఆర్ పి ఎస్ నాయకులు వలవల శ్రీధర్, కాకిలేటి సురేష్, బసవ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా ముస్లిం మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా మిర్జాపూర్ అలీ నీ నియమించడం జరిగిందని ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ తెలిపారు



**చింతలపూడి (సందేశం టైమ్స్)** ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రాఘవపురానికి చెందిన మీరు జాఫర్ అలీ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి, అలాగే నియోజవర్గ నాయకత్వానికి కృతజ్ఞతలు చేశారు. అదేవిధంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గారికి, చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ సుబ్బారావు గారికి మరియు యేసు వరప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు శ్రీ సొంగ రోషన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఏలూరు జిల్లా బిజెపి ముస్లిం మైనారిటీ మోర్చా అధ్యక్ష పదవి వచ్చిందని ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో ఆయన శాలువాతో సత్కరించి అభినందించారు. ఇదేవిధంగా ఇంకా మరెన్నో పదవులు అలంకరించాలని అన్నారు

# హిందువులకే అవమానాలు

ఒక నిర్ణయాత్మకమైన న్యాయపోరాటంలో గెలిచిన తర్వాత కూడా, భక్తులు తమ సొంత ఆస్తిపై ఒక చిన్న, శాంతియుతమైన ఆచారాన్ని కూడా పాటించలేకపోతే, ఇక ఈ దేశంలో వారికి రాజ్యాంగబద్ధమైన న్యాయం ఎక్కడ లభిస్తుంది? భారతదేశంలోని హిందువులందరూ ఒక కఠోర నిజాన్ని అర్థం చేసుకోవాలి. దీపం వెలిగించే హక్కు మనకే ఉందని చెన్నై హైకోర్టు మొదట సింగిల్ జడ్జి ద్వారా, ఆ తర్వాత ఉన్నత ధర్మాసనం ద్వారా ధృవీకరించింది. చట్టపరంగా మనం గెలిచాం. కానీ ఆచరణలో మాత్రం సర్దుకుపోవాల్సి వచ్చింది. మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి. ఏ మతపరమైన పండుగనైనా ఒక వారం ఆలస్యంగా జరుపుకోగలరా? ఒక పవిత్రమైన రోజు వేడుకను వేరే సమయానికి మార్చగలరా? లేదు. ఎందుకంటే మతపరమైన సమయం, క్యాలెండర్ల పవిత్రత చర్చించలేనివి. అయినా సనాతన ధర్మానికి సంబంధించిన ఆ పవిత్రమైన కార్తీక దీపపు క్షణం దొంగిలించబడింది. అది శాశ్వతంగా మాయమైపోయింది. ఎందుకంటే హిందువులను చులకనగా తీసుకుంటున్నారు. ప్రభుత్వాలు, అధికారులు, ఎన్జీవోలు, మేధావులమని



చెప్పుకునే బృందాలు.. ఇలా ఎవరైనా సరే, నష్టాన్ని అంగీకరించి సర్దుకుపోయేది మాత్రం ప్రతిసారీ హిందువులే. మనం హక్కును సాధించుకున్నాం, కానీ ఆచారాన్ని కోల్పోయాం. ఈ పునరావృత, వ్యవస్థాగత తిరస్కరణ కారణంగా, కేవలం కోర్టు విజయాలు మాత్రమే కాకుండా అంతకుమించి డిమాండ్ చేయాల్సిన సమయం వచ్చింది. భక్తులే తమ దేవాలయాలు, మతపరమైన వ్యవహారాలను చురుకుగా నిర్వహించే 'సనాతన ధర్మ రక్షా బోర్డు' మనకు అవసరం. హిందూ సంప్రదాయాలను, ఆచారాలను అపహాస్యం చేయడం కొన్ని సమూహాలకు పరిపాటిగా మారింది. ఇతర మతాల కార్యక్రమాల విషయంలో వారు అదే ధైర్యం చేయగలరా? హిందువులకు ఆర్టికల్ 25 ప్రాథమిక హక్కు కాకుండా, ఐచ్ఛిక హక్కుగా మారిందా? ఒక పోలీస్ కమిషనర్ లేదా జిల్లా మేజిస్ట్రేట్ నిర్దిష్ట హైకోర్టు ఆదేశాలను ఏకపక్షంగా రద్దు చేయగలరా? చట్టబద్ధమైన భూమిలో దీపం వెలిగించడం 'హానిచేయని మతపరమైన చర్య' అని హైకోర్టు నిర్ధారించినప్పుడు, ఈ ఆచారం మత సామరస్యానికి ముప్పు అని ఎవరు, ఏ చట్టపరమైన యంత్రాంగం ద్వారా నిర్ణయిస్తారు? హిందూ మత సంస్థల శాఖ (%ఎ=డజజు%) అధికారులు నిలకడగా హిందూ భక్తుల ప్రయోజనాలకు, ఆలయ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఎందుకు వ్యవహరిస్తున్నారు? వారెలా జవాబుదారీతనం నుంచి తప్పించుకుంటున్నారు? మతపరమైన సమస్యలు తలెత్తినప్పుడు అబ్రహామిక్ మతాలను (అరేబియా మూలాలున్న మతాలు) అనుసరించేవారిలో ఉన్న ఐక్యతా స్ఫూర్తిని, సంఘీభావాన్ని హిందువులు గమనించాలి. వారు తమ విశ్వాసం కోసం జాతి, ప్రాంతీయ, భాషా భేదాలను అధిగమిస్తారు. హిందువులు కులం, ప్రాంతం, భాషా అడ్డంకులతో విడిపోయి ఉన్నంత కాలం, హిందూ మతం, దాని ఆచారాలపై అపహాస్యాలు, అవమానాలు కొనసాగుతూనే ఉంటాయి. మన దేశంలోని హిందువులు హిందూ ధర్మం (తమిళంలో అరం) స్ఫూర్తితో ఒక ఉమ్మడి కనీస కార్యక్రమం కింద ఏకం కాకపోతే, ఈ స్ఫూర్తి నశించిపోతుంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, కామాఖ్య నుంచి ద్వారక వరకు ఉన్న ప్రతి హిందువు తమ సొంత గడ్డపై హిందువులు ఎదుర్కొంటున్న అవమానాలపై మేల్కొనే రోజు వస్తుందని నేను ఆశిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్





ప్రభుత్వం టీచర్లకు గౌరవం ఇస్తుంది. మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయులను నియమించాం. పారదర్శకంగా బదిలీలు చేపట్టాం. టీచర్లను గౌరవించే బాధ్యత మాది, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది," అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితిని తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**'కలలకు రెక్కలు'.. విదేశీ విద్యకు భరోసా**

రాష్ట్రంలోని విద్యార్థులు ఉన్నత, విదేశీ విద్యకు దూరమవ్వకూడదనే లక్ష్యంతో 'కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకం కింద విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అయ్యే ఖర్చు మొత్తాన్ని పావలా వడ్డీకే రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు తమ ఆశయాలను చంపుకోవాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే ప్రథమ స్థానం దక్కేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా, విద్యాశాఖను సమర్థంగా నిర్వహిస్తున్నారంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను చంద్రబాబు అభినందించారు.

**ఆవిష్కరణలకు పెద్దపీట.. ఇన్నోవేటర్స్ సమ్మిట్**

విద్యార్థుల్లో సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వచ్చే ఏడాది జనవరిలో "స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్" నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. ఏడో తరగతి నుంచే విద్యార్థులను వినూత్నంగా ఆలోచించేలా తీర్చిదిద్దుతామని, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వారి ప్రతిభను గుర్తించి పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశం కల్పిస్తామని చెప్పారు.

భామిని మోడల్ స్కూల్‌లోని ల్యాబ్స్‌ను పరిశీలించిన ఆయన, 'క్లిక్కర్ టూల్' ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసే విధానాన్ని ప్రశంసించారు. 'స్కై, మౌంటెన్, స్టీమ్'గా విద్యార్థులను వర్గీకరించి, వారి బలాబలాలకు అనుగుణంగా బోధన చేయడం మంచి ఫలితాలనిస్తుందన్నారు.

**విలువలతో కూడిన విద్య.. సంపూర్ణ వికాసం**

చదువుతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగానే చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం కోసం 'డొక్కా సీతమ్మ' పథకాన్ని, రాజకీయ రంగులు లేని స్టూడెంట్ కిట్లను అందిస్తున్నామని గుర్తుచేశారు. శనివారం 'నో బ్యాగ్ డే' వంటి కార్యక్రమాలతో విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకునే వాతావరణం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం, మంత్రి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.



# రూ.532 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులపై వరాల జల్లు కురిపించారు. ఈరోజు ఆయన రూ.532.24 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన పనులలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, రూ.26 కోట్లతో నర్సింగ్ కాలేజీ, పలు రోడ్ల విస్తరణ పనులు ఉన్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు ఫాంహౌస్‌లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు కానీ, ఉద్యమగడ్డ వరంగల్‌కు ఏమీ చేయలేదు. వారు ఆస్తులు సంపాదించుకున్నారు తప్ప ఈ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేశారు" అని ఆయన మండిపడ్డారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటోందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో కేసీఆర్ పేదలను మోసం చేశారని, తాము పేదల ఆత్మగౌరవం నిలబెట్టేందుకు 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని సీఎం స్పష్టం చేశారు. మార్చి 31 లోగా వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ డ్రైనేజీ వ్యవస్థను కూడా నిర్మిస్తామని ప్రకటించారు.

# ఈశ్వర్ మరణానికి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కారణం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన దారుణ మోసానికి ఈశ్వర్ నిండు ప్రాణం బలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని తట్టుకోలేక శ్రీసాయి ఈశ్వర్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికి కుదించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యే అని ఆయన విమర్శించారు. కులగణన మొదలు న్యాయస్థానాల్లో నిలబడని జీవోల వరకు కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. శ్రీసాయి ఈశ్వర్ కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్పోర్ట్స్ మేనియా 2025 ను విజయవంతం చేయాలి



**సందేశం టైమ్స్ - శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మండల స్థాయి క్రీడాకార్యక్రమం %-% స్పోర్ట్స్ మేనియా 2025 ఈ నెల డిసెంబర్ 10, 11, 12 మరియు 15 తేదీలలో గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు పొన్నాడ లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం అథ్లెటిక్స్, జట్టు క్రీడలు సహా పలు విభాగాల్లో పోటీలు జరుగనున్నాయనీ. పోటీలు విజయవంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేపడుతున్నామని సంఘం తెలిపారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలలు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం సభ్యులు కోరారు.

# హెూంగార్డ్స్ 63వ రైజింగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ కి శుభాకాంక్షలు..



**శేరిలింగంపల్లి సందేశం టైమ్స్ ప్రతినిధి..** హెూం గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగాతెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ ఉపాధ్యకులు అశోక్ కుమార్ రాష్ట్రం లో హెూం గార్డ్స్ గా విధులు నిర్వహిస్తున్న వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే వారి ప్రభుత్వం వారి సేవలను గుర్తించి ఈ సందర్భంగా తమ డిమాండ్ లను వివరించారు

1) మరణించిన మరియు పదవి విరమణ పొందిన హెూంగార్డ్స్ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, చనిపోయిన హెూంగార్డు వాళ్ళ కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలి కారుణ్య నియామకాలు చేపట్టాలి

2) ప్రస్తుతం మా యొక్క రోజువారి గౌరవ వేతనం 1000 రూపాయలు ఇస్తున్నారు దీనివలన మా యొక్క కుటుంబాల పోషక భారం అవుతుంది . కావున మా ప్రస్తుతం కుటుంబ పరిస్థితి ఆర్థిక సమస్యలు దృష్టిలో పెట్టుకొని రోజువారి వేతనం 1500 రూపాయలు ఇవ్వాలని కోరుకుంటున్నాం

3) కానిస్టేబుల్ మాదిరిగా హెూంగార్డుసుకు ఆరోగ్య భద్రత కార్డు అందించాలి.

4) సాధారణ సెలవులు 15 రోజులు ఇవ్వాలని, తీవ్ర ఆరోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు కానిస్టేబుల్ మాదిరిగా వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వగలరని కోరుకుంటున్నాము అని తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా జరగాలి: సాధారణ పరిశీలకులు రవి నాయక్



**సందేశం టైమ్స్ :** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయి పారదర్శకతతో, భాద్యతతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి గురువారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో నిర్వహించారు. మొదటి విడతలో జరిగే ఆత్మకూరు (ఎస్), సూర్యాపేట, జాజిరెడ్డిగూడెం, నాగారం, నూతనకల్, మద్దిరాల, తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల్లోని గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, ఉద్యోగులు పనిచేస్తున్న మండలం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పోలింగ్ విధులను నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 159 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1442 వార్డు స్థానాల ఎన్నికల నిర్వహణ కోసం 20% రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 1,683 మంది ప్రిసైడింగ్ అధికారులు, 2,260 మంది ఓ.పి.ఓల ర్యాండమైజేషన్ పూర్తయింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జడ్పీ సీఈఓ వి.వి. అప్పారావు, డీపీఓ యాదగిరి, డీఎల్పీఓ నారాయణ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జోగిపేటలో ఘనంగా జన్మదిన వేడుకలు - సామాజిక సేవా కార్యక్రమాలకు విశేష స్పందన





**సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జోగిపేట పట్టణంలో ఓ ప్రజా ప్రతినిధి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానికంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి స్థానికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేదపండితులు, ఆశ్రమ విద్యార్థులు ఆశీర్వచనాలు అందించారు. జోగిపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులతో కలిసి కేకు కట్ చేయడం, వారితో సహపంక్తి భోజనం చేయడం జరిగింది. అనంతరం స్థానిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, రక్తదానం కార్యక్రమాలను ప్రారంభించారు. అదే కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో దివ్యాంగులకు సహాయక పరికరాలు పంపిణీ చేశారు. పుట్టినరోజు సందర్భంగా వచ్చిన స్థానికులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు, వివిధ మండలాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న, ఒట్టె జానయ్య, హరిశంకర్ ల పిలుపుమేరకు బీసీ ధర్నా.

## పాల్గొన్న బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం.



**శేరిలింగంపల్లి సందేశం టైమ్స్ ప్రతినిధి..** బీసీ ల కి 42 శాతం రిజర్వేషన్ల అమలులో జాప్యం చేస్తు బీసీలను మోసం చేస్తున్నారని ఆవేదన చెందిన ఈశ్వర్ సాయి చారి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని బీసీ ఉద్యమానికి ప్రాణాన్ని కూడా బలి ఇస్తానని చివరి కి ఆత్మహుతి చేసుకోవడం జరిగింది. ప్రాణం పోతుందనీ తెలిసి సాయి ఈశ్వర చారి తన ప్రాణా త్యాగం తో బిసి ఉద్యమానికి అంకితం చేశారు . న్యాయం కోసం అమరత్వం చేయడం జరిగింది. తీన్మార్ మల్లన్న ఒట్టే జానయ్య, హరి శంకర్ గౌడ్ ల పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారీ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింగ్ యాదవ్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మహిళా కార్యకర్తలు ప్రశాంత్ కార్యకర్తలు నాయకులు పాల్గొని పాల్గొనికార్యకర్తలు నాయకులు విజయవంతం చేయడం జరిగింది. జై బీసీ బీసీల ఐక్యత వర్ధిల్లాలి బీసీల ద్రోహులుల్లారా ఖబర్దార్ ఖబర్దార్ అనేక నినాదాలతో గాంధీ ఆసుపత్రి నినాదాలతో మారి మోగిపోయింది మూడు గంటల పాటు ధర్నా చేస్తూ పోలీసు జులుం నశించాలి బీసీ ద్రోహుల్లారా ఖబర్దార్ ఖబర్దార్ మాకు సామాజిక న్యాయం జరిగే పోరాడుతామని అందరూ నాయకులు ప్రసంగించడం జరిగింది. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని పోరాటం చేద్దాం మన న్యాయమైన కోరికలను సాధించేవరకు ఉద్యమం చేద్దామని పిలుపునిచ్చారు బీసీ రాష్ట్ర ఐక్య అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో బీసీ లందరూ ఏకం కావాలని ఐకమత్యంతో మనం అన్ని సాధించుకుందామని చెప్పడం జరిగింది అధికారమే అంతిమ లక్ష్యం బహుజన రాజ్యం బీసీ రాజ్యం వచ్చేవరకు విప్లవ రూపంలో పోరాడుదాం అని రామచంద్ర యాదవ్ బీసీ ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది . విద్య వైద్యం, రాజకీయ అన్నింట న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని ఈ పోరాటంలో నాయకులు కార్యకర్తలు మేధావులు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పోరాటంలో పాల్గొనాలని బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు బీసీల ఐక్యత వర్ధిల్లాలి జేబీసీ నినాదాలతో గాంధీ ఆసుపత్రి ప్రాంగణం దద్దరిల్లింది బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరగడమే లక్ష్యం అధికారమే అంతిమ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి,తీన్మార్ మల్లన్న, ఒట్టే జానయ్య, హరి శంకర్ గౌడ్, ఆర్కే సాయన్న ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, విజయలక్ష్మి మహిళలు నాయకులు చాలామంది పాల్గొని ఈ ధర్నా కార్యక్రమాన్ని పోలీసు అరెస్ట మధ్యన విరమించడం జరిగింది. పోలీసులు నశించాలి అరెస్టులతో ఉద్యమం ఆగదని కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్తామని బీసీలు నినదించడం జరిగింది ఈ పోరాటం ఇంతటితో ఆగేది లేదని బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజల్లారా ప్రతి ఒక్కరూ పోరాటంలో పాల్గొనండి అని ప్రత్యేకంగా పిలుపునివ్వడం జరిగింది.

# ఆదర్శ్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సి సి కెమెరాల కోసం 10,00000 మంజూరు..



**శేరిలింగంపల్లి సందేశం టైమ్స్ ప్రతినిధి..** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు , సీసీ కెమెరాల ఏర్పాటుకు 10,00,000/- పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో (ఎస్. డి ఎఫ్ నిధుల తో ) నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను ఆదర్శ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందచేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూఆదర్శ్ నగర్ కాలనీ లో అభివృద్ధి లో భాగంగా కాలనీ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు మరియు సీసీ కెమెరాల ఏర్పాటు కు ఎస్ డి ఎఫ్ ఫండ్స్ ద్వారా మొత్తము 10,00 ,000/- పది లక్షల రూపాయల ఎమ్మెల్యే (ఎస్ డి ఎఫ్ ఫండ్స్ ) నుండి మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదనలు పంపడం జరిగినది అని , నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, చిన్న చిన్న సమావేశాలు, సభలు,ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు .శేరిలింగంపల్లి డివిజన్ మరియు నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. సీసీ కెమెరాల ను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, కాలనీ లలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయి అని , కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయం అని , సీసీ కెమెరా ల ఏర్పాటు కు చొరవ తీసుకోవడం చాల గొప్ప విషయం అని ,శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని ,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని ,ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాల వలన కేస్ ల పరిష్కారం సులువు అవుతుంది అని, నేర శోధన ,నేర నివారణ కు ఎంతో తోడ్పడతాయి అని ,కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు , సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృషి గా ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా 1 కోటి రూపాయలు కేటాయించడం జరిగినది అని గాంధీ తెలియచేశారు . మహిళల,ప్రజల రక్షణకు,దొంగతనాలు అరికట్టడానికి సి.సి.కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,24 గంటల పాటు, నిరంతరం పనిచేసే నిఘా నేత్రలను ప్రతి కాలనీ, బస్తీలో ఏర్పాటు చేసుకోవాలి అని ప్రతి కాలనీలో,బస్తీలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంవలన దొంగతనాలు,నేరాలు జరిగినపుడు పోలీసులకు నేరస్తులను గుర్తించడంలో మరియు కీలక సమయం లో సాక్ష్యంగా ఎంతగానో ఉపయోగపడుతాయి అని గాంధీ తెలియచేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ నగర్ కాలనీ సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరియు సీసీ కెమెరాల ఏర్పాటు కు 10 లక్షల రూపాయలు నిధుల మంజూరి కి సహకరించిన పి ఎ సి చైర్మన్ గాంధీ కి కాలనీ వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ,అదేవిధంగా గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, జి. వి రావు, తంబీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారతీయ ప్రాచీన వైద్య విధానాలకు పూర్వవైభవం తథ్యం: ఆలే శ్యామ్ కుమార్

## కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో ఆయుఃవృద్ధి వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభోత్సవం..



**శేరిలింగంపల్లి సందేశం టైమ్స్ ప్రతినిధి..** భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హెూమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లినిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు బైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హెూమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం, హెూమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యంను ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు. రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, ఎస్ బి ఐ రిటైర్డ్ ఏ జి ఎం బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హెూమియో వైద్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కే.వి.కే గడ్డిపల్లిలో ప్రపంచ మృత్తిక దినోత్సవ సందర్భంగా పకృతి వ్యవసాయంపై కిసాన్ మేళా




**సందేశం టైమ్స్ :** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో శుక్రవారం నాడు నిర్వహించిన ప్రపంచ మృత్తిక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై కిసాన్ మేళాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. జి శ్రీధర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారని కే.వి.కే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జ్ శ్రీ డి. నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మొదటగా వ్యవసాయ ప్రదర్శనను శ్రీ.జి. శ్రీధర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు తర్వాత ప్రదర్శనలో ఏర్పాటు చేసిన డెమోస్ అని చూసి రైతులకు ఉపయోగపడే ప్రకృతి వ్యవసాయాన్ని తిలకించారు.వారు మాట్లాడుతూ నేలను (మట్టి) పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు అన్నారు,ఆరోగ్యకరమైన నేలలు ఆరోగ్యకరమైన నగరాలకు పునాది, భవిష్యత్ నాంది అన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు జీవ సంబంధ పురుగు మందులు పచ్చిరొట్ట, జీవన ఎరువులు ఉపయోగించాలి. సమగ్ర వ్యవసాయ పద్ధతులను పాటించి నేల కోతను అరికట్టాలి. నీటి వినియోగాన్ని సమర్ధవంతంగా చేపట్టాలి. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి. నేలను కప్పి ఉంచే పద్ధతిని అనుసరించాలి. పంట మార్పిడి, అంతరపంటలు, సాగు విధానాల కొనసాగింపుతో నేత కోతను అరికట్టవచ్చు అని రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జ్ శ్రీ డి. నరేశ్ మాట్లాడుతూ రైతులు కేవలం ఒకే రకమైన పంటలు వేసుకోకుండా సమగ్ర వ్యవసాయ విధానాలను పాటిస్తూ అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. నేల సారవంతం తగ్గడానికి గల కారణాలు, నేల ఆరోగ్య పరిరక్షణకు పాటించవలసిన పద్ధతుల గురించి తెలిపారు. అలాగే సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు అవలంబిస్తూ నేల ఆరోగ్యన్ని కాపాడుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో నేల పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార ఆరోగ్య పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి, కే.వి.కే శాస్త్రవేత్తలు డీ.నరేష్, సి.హేచ్. నరేష్, ఎ.కిరణ్, పి. అక్షిత్ సాయి, యన్ సుగంధి, నూతనకల్ మండల వ్యవసాయ అధికారి కే . మల్లారెడ్డి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఏ. నరేశ్, సూపర్డెంట్ ఉపేందర్, స్టెనో ఎం.సైదులు ఇఫ్కో జిల్లా మేనేజర్ ఏ. వెంకటేశ్, రైతులు మరియు వ్యవసాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మర్వెల్లి గ్రామ ప్రజలు



**సందేశం టైమ్స్, సంగారెడ్డి టౌన్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని జోగిపేట్‌లో మంత్రి దామోదర్ గారి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మర్వెల్లి గ్రామానికి చెందిన పలువురు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి మాజీ సర్పంచ్ పట్లోళ్ల శివశరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల పరమేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ చాకలి బస్వారాజ్, మాజీ ఎంపీపీ అనసూజ, మర్వెల్లి గ్రామ యువకులు ఉన్నారు. కార్యక్రమం పూర్తిగా సామాజిక సందర్భంగా నిర్వహించబడినదని, ఎలాంటి రాజకీయ ప్రచారం జరగలేదని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# మానూర్ మండలంలో బోరంచ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు



**సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం బోరంచ గ్రామానికి చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు నిబంధనలకు అనుగుణంగా శుక్రవారం తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. అభ్యర్థులతో పాటు గ్రామంలోని పలువురు స్థానికులు నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. నామినేషన్ ప్రక్రియను సంబంధిత అధికారులు పారదర్శకంగా స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, యువ ప్రతినిధులు మరియు కొన్ని స్థానికులు పత్రాల దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో పూర్తయింది.

# బీసీ రిజర్వేషన్లపై అవగాహన - యువతలో ఆవేదన వ్యక్తం



**సందేశం టైమ్స్: నారాయణఖేడ్ ఇంచార్జి, డిసెంబర్ 5** బీసీ సమాజానికి సంబంధించిన రిజర్వేషన్ల విషయంలో తీసుకోవాల్సిన విధానంపై స్పష్టత లేకపోవడం వల్ల కొంతమంది యువతలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల బీసీ యువకుడు సాయి ఈశ్వర్ చారి వ్యక్తిగత మనస్తాపంతో తీవ్ర ఆవేదనకు గురైన సంఘటనపై వివిధ బీసీ సంఘాలతో పాటు సొసైటీ ప్రతినిధులు తమ చింతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ రిజర్వేషన్ల అంశం చట్టపరమైనది, రాజ్యాంగపరమైనదని, దీనిపై ప్రభుత్వాలు తగిన విధాన నిర్ణయాలు తీసుకునే వరకు ఏ యువకుడూ ఆవేశపూరిత చర్యలకు పాల్పడకూడదని సూచించారు. సమస్యల పరిష్కారం చర్చలు, అవగాహన కార్యక్రమాలు, ప్రజాస్వామ్యపరమైన విధానాల ద్వారానే సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ శాతం పెంపు విషయంలో ప్రభుత్వం పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని సంఘాల ప్రతినిధులు అభిప్రాయం వెల్లడించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల అధ్యక్షులు, వర్కింగ్ సభ్యులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలో నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలి : కలెక్టర్ పవార్



**సందేశం టైమ్స్: సూర్యాపేట ఎ డిసెంబర్ 5** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన చింతలపాలెం, దొండపాడు, మేళ్లచెర్వు, రామాపురం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రామాపురం, యతిరాజపురం తండా, రామాంజనేయ తండా, రేవూరు, దొండపాడు, వజీనేపల్లి, గాంధీనగర్ తండా, పులిచింతల ప్రాజెక్ట్ కాలనీతో పాటు చింతలపాలెం, గుడిమల్కాపురం, కొత్తగూడెం, ఎర్రకుంట తండా, మేళ్లచెరువు, వెల్లటూరు, వెంకట్రాంపురం, ఎర్రగట్టు తండా గ్రామాలకు సంబంధించిన సర్పంచ్%-%వార్డ్ సభ్యుల నామినేషన్లు స్వీకరణ జరుగుతోందని తెలిపారు. నామినేషన్ పత్రాలు దాఖలు సమయంలో పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారని, అభ్యర్థులు ఏవైనా సందేహాలు ఉంటే అక్కడే తెలుసుకోవాలని సూచించారు. శుక్రవారం నామినేషన్ల చివరి రోజు కావడంతో అభ్యర్థుల రద్దీ పెరగనున్న నేపథ్యంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా టోకెన్ల పద్ధతిలో నామినేషన్లు స్వీకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే టి%-%పోల్ యాప్‌లో నామినేషన్ వివరాలు నమోదు చేయేటప్పుడు తప్పులు దొర్లకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటనలో తహసిల్దార్లు రాజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎంపీడీవోలు ఆస్కర్ అలీ, రామచంద్రరావు, ఎంపీఓ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో నామినేషన్ స్వీకరణ సజావుగా - అభ్యర్థులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచన



**సందేశం టైమ్స్: సూర్యాపేట జిల్లా ప్రతినిది** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ సజావుగా జరుగుతుందని, జారీ చేసిన టోకెన్స్ ఆధారంగా ప్రతి అభ్యర్థి నామినేషన్ పత్రాలు తప్పకుండా స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ఎన్నికల సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మఠంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. మఠంపల్లి క్లస్టర్‌కు చెందిన మఠంపల్లి, గుండ్లపల్లి, రఘునాథపాలెం, చౌటపల్లి, బక్కమంతులగూడెం గ్రామాల సర్పంచ్, వార్డ్ సభ్యుల నామినేషన్ పత్రాలు టోకెన్స్ జారీ ప్రకారం స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటినా నామినేషన్ కేంద్రం ఆవరణలో ఉన్న ప్రతి ఒక్కరికీ టోకెన్లు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు మరియు వారి ప్రతినిధులు సిబ్బందికి సహకరిస్తే మరో కౌంటర్‌ను ఏర్పాటు చేసి మరింత వేగంగా వరుస క్రమంలో నామినేషన్ పత్రాలు స్వీకరించనున్నట్లు కూడా స్పష్టం చేశారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కేంద్రంలో కూర్చునేందుకు కుర్చీలు, త్రాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మంగ, ఎంపిడిఓ జగదీశ్ తదితర అధికారులు ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పల్లెల్లో గ్రామపంచాయతీ ఎన్నికల సందడి - ప్రచారం జోరుగా కొనసాగుతోంది



**సందేశం టైమ్స్: ఆందోల్** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. తొలివిడత పోలింగ్ ఈ నెల 11వ తేదీన జరగనున్న నేపథ్యంలో, టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ఇంటింటా తిరుగుతూ తమ పరిచయాన్ని చేసుకుంటున్నారు. కుసంగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ అభేద్ బేగం, సంగమేశ్వర్ గౌడ్‌లు పోటీలో ఉన్నారు. గ్రామస్థులతో అభ్యర్థులు సమావేశాలు నిర్వహిస్తూ, తమ అభ్యర్థిత్వాన్ని వివరించారు. స్థానిక సమస్యలు, గ్రామ అవసరాలు, అభివృద్ధి అంశాలపై గ్రామస్థులు అభ్యర్థులకు సూచనలు చేశారు. ఎన్నికల్లో సజావుగా పోలింగ్ జరగేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామస్థులు ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని అభిప్రాయపడుతున్నారు. గ్రామంలో ప్రచార కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో సామాజిక సేవా కార్యక్రమాల మధ్య జన్మదిన వేడుకలు



**సందేశం టైమ్స్: సంగారెడ్డి టౌన్ ప్రతినిధి** సంగారెడ్డి మరియు జోగిపేట ప్రాంతాల్లో ఒక ప్రజా ప్రతినిధి జన్మదినం సందర్భంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉదయం వేళ స్థానిక వేదపండితులు, వేదపఠన విద్యార్థులు ఆయన్ని ఆశీర్వదించారు. పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులతో సమావేశమై, కేక్ కట్ చేసి, సహపంక్తి భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో సరళంగా మాట్లాడుతూ వారిని అభినందించారు. జోగిపేటలోని విద్యాసంస్థలో విద్యార్థులతో జరిగిన కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థలు సహకరించాయి. బాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్, రక్తదానం కార్యక్రమాన్ని స్థానిక కార్యకర్తలు ప్రారంభించారు. అలాగే సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థల సాయంతో దివ్యాంగులకు అవసరమైన సహాయక పరికరాలు అందజేశారు. స్థానిక ప్రజలు, అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# రెండవ దశ చివరి రోజు నామినేషన్ల జోరు



**సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మంగళవారం ముగిసింది. ఆదివారం ప్రారంభమైన ఈ ప్రక్రియలో ఆందోల్, వట్పల్లి మండలాలతో సహా పలు మండలాల నుండి సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవులకు ఆసక్తి గల అభ్యర్థులు ఆయా క్లస్టర్ కేంద్రాల్లో ఉన్న ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. చివరి రోజు కావడంతో వివిధ గ్రామాల నుండి అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరై నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియ పూర్తవడంతో, బుధవారం నుండి అభ్యర్థులు సమర్పించిన పత్రాల పరిశీలన చేపడతామని ఎన్నికల అధికారులు తెలిపారు. పరిశీలనలో అర్హత సాధించిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు చేపడతారు. ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఆందోల్ నియోజకవర్గం - అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందడి



**సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముస్లాపూర్ గ్రామంలో ప్రచారం జోరుగా కొనసాగుతోంది. పలు పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థులు తమ తమ విధానాలను ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి తిరుగుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో అభ్యర్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొంది. స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలు, ప్రజా అవసరాలపై గ్రామస్తులు అభ్యర్థులతో చర్చిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు పూర్తి చేశారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006